
# కుడి ఎడమైతే

కొలపల్లి ఈశ్వర్




డియర్ స్వీట్ హార్ట్,

ఇన్నాళ్ళ నీ ఆరాటానికి ఇక ఫుల్‌స్టాప్ పెట్టదలచుకున్నా. వచ్చే ఆదివారం సరిగ్గా సాయంత్రం ఆరున్నరకు ఇందిరా పార్క్‌కు వచ్చేయ్. నా సాక్షాత్కారం జరుగుతుంది. నీ జన్మ ధన్యమవుతుంది. నన్నెలా గుర్తుపట్టాలో తెలుసా? ఆకాశాన్ని మడిచి కట్టుకుని ఒళ్ళంతా నక్షత్రాలు అద్దుకుని పార్క్‌లో పచ్చికమీద మెరిసిపోతూ దర్శనిమస్తా. అర్థం కాలేదా? లవ్ లాంగ్వేజ్ ఇలాగే ఉంటుంది. యూ మై డియర్ ఫూల్. లైట్ బ్లూ శారీ విత్ గ్రీన్ కలర్ బ్లౌజ్ వేసుకుంటానన్న మాట. జడలో ఒకే ఒక పసుపురంగు గులాబీ, ఆకులతో సహా పెట్టుకుంటాను. చెవి పక్కగా కాదు. నాకట్లా ఎలర్జీ. ఖచ్చితంగా జడలో తురుముకుంటా. ఓ ముఖ్యమైన విషయం, ఇన్నాళ్ళుగా నా ప్రేమలేఖలు నీ గుండెల్లో రేపిన అలజడినంతా ఓ కాగితంమీద చిలకరించి పట్రా. ఐ మీన్ నీ లవ్‌నంతా ఓ లెటర్ ఫామ్‌లో నాకందించాలి. మొదటి సారిగా మనం కలుసుకుంటున్న సందర్భంలో నీ తొలి ప్రేమలేఖే నాకిచ్చే గిఫ్ట్. ఓకే. బై సీ.. యూ...

ఇట్లు,<br>
నీ....

బాత్‌రూం తెరుచుకుంటున్న చప్పుడవ్వడంతో ఉత్తరాన్ని చకచకా మడిచి హేంగర్‌కి తగిలించివున్న ప్యాంటు జేబులో యథాప్రకారం పెట్టేసి ఒక్క దూకులో కిచెన్‌లోకొచ్చి పడ్డది వాసంతి.

గోపాలకృష్ణ టవల్ చుట్టుకుంటున్న ఒంటితో ఈల వేసుకుంటూ బాత్‌రూమ్‌లో నుంచి బయటకొచ్చాడు.

అలసిన్నా ఈల వేస్తుంటే ఒళ్ళంతా కారం రాసినట్టుంటుంది వాసంతికి.

"వాసూ! టిఫిన్" డ్రస్ చేసుకుంటూ కేకేశాడు.

వాసంతి ప్లేట్‌లో నాలుగు ఇడ్లీలు, చట్నీ వేసి హాల్‌లో ఉన్న డైనింగ్ టేబుల్‌మీద పెద్ద శబ్దం వచ్చేలా పెట్టింది.

ఆ చప్పుడికి అద్దంముందు నిలబడి తల దువ్వుకుంటున్న గోపాలకృష్ణ ఇటు తిరిగిపోయి "ఏంటీ చెయ్యి జారిందా?" అన్నాడు.

"దేన్నీ అంత ఈజీగా జారనివ్వనులెండి. కావాలనే పెట్టాను" అన్నది.

"ఓహో కోపమా?" గోపాలకృష్ణ అదోలా నవ్వుతూ ఆమెకేసి చూశాడు. అతని చూపులు తేనెలా మాగిన చెర్రీస్‌లా ఉన్న ఆమె పెదవులకంటుకుపోయాయి. "ఏ మాట కామాటే అనుకోవాలి... మామూలుగా కన్నా కోపంలోనే నువ్వు అందంగా ఉంటావోయ్!" అన్నాడు.

"ఆహాఁ... అయితే ఇకమీదట ఇదే కంటిన్యూ చేస్తాను" మరింతగా మూతి బిగించింది.

గోపాలకృష్ణ తింటున్న ఇడ్లీ వదిలేసి వాసంతి చెయ్యి పట్టుకుని తన మీదకు లాక్కున్నాడు. హఠాత్తుగా అతనట్లా లాగడంతో అన్‌బేలన్స్ అయిపోయిన వాసంతి పూర్తిగా అతనిమీదకు పడిపోయింది. వాసంతి పెదాల్ని తన పెదాల్తో వడిసిపట్టి పిండుకు తాగుతూ ఆమె నడుంమీదకు తమకంగా చేతిని పోనిచ్చాడు.

శరీరం మాత్రమే గానీ మనసు అన్ బేలన్స్ కాలేదు వాసంతికి.

మరోసారైతే అతన్ని తీగలా పెనవేసేదేమో గానీ, ప్రస్తుతం నాగులా బుసకొడుతూ అతని మీంచి లేచింది.

గోపాలకృష్ణ డిసప్పాయింట్‌గా చూస్తున్నంతలో చెప్పింది.

"నేనివాళ మా పుట్టింటికి వెళ్ళిపోతున్నా..."

"ఏం? అంత అర్జెంటు?" అడిగాడు.

"అర్జంటే... వెరీ అర్జెంట్..."

వాసంతి మొండితనం తెలుసు గోపాలకృష్ణకు. అందుకే అన్నాడు "అట్లాగేలే సాయంత్రం ఆఫీసు నుండి రాగానే ట్రెయినెక్కిస్తాను".

"మీరెక్కిస్తేనే ఎక్కలేనంత అమాయకురాల్నేం కాను, మీరు సాయంత్రం వచ్చేసరికే నేను వెళ్ళిపోయి ఉంటాను".

గోపాలకృష్ణ రెండు నిముషాల వరకూ ఏం మాట్లాడలేదు. ఇడ్లీ తింటూ వుండిపోయాడు. అతను ఇడ్లీ తినడం పూర్తి చేయగానే వాసంతి టీ

## కోల్డ్‌వార్

ఐశ్వర్యారాయ్, రాణీముఖర్జీల మధ్య కోల్డ్‌వార్ జరుగుతోంది. సల్మాన్ కారణంగా ఐస్ షారూఖ్‌ఖాన్ హోమ్ ప్రొడక్షన్ 'చల్‌తే చల్‌తే'లో ఛాన్స్ పోగొట్టుకుంది. రాణి, ఐస్ ఇద్దరూ ఇంతకుముందు క్లోజ్ ఫ్రెండ్స్‌గా ఉండేవాళ్ళు. అయితే ఇప్పుడు శత్రువులుగా మారారు. బయటికి ఇద్దరూ కామ్‌గా ఉన్నా మనసులో మాత్రం ఒకరంటే ఒకరికి గిట్టడం లేదు. ఇంతకీ అసలు కారణం రాణీముఖర్జీ తను ఆ సినిమాలో యాక్ట్ చేస్తున్న విషయాన్ని కనీసం మాట మాత్రంగానైనా చెప్పలేదట.



తెచ్చిపెట్టింది.

గోపాలకృష్ణ ప్యాంటు జేబులోకి చేయి పోనిచ్చి పర్స్ తీసి ఓ వెయ్యి రూపాయలు తీసి వాసంతికివ్వబోయాడు.

"అక్కర్లేదు. నా దగ్గరుంది" ఖచ్చితంగా చెప్పింది.

డబ్బు పర్స్‌లోకి నెట్టేసి టీ తీసుకున్నాడు "మళ్ళీ ఎప్పుడొస్తావ్?"

"ఆదివారం దాకా రాను" అతని కళ్ళల్లోకి చూస్తూ ఆ పదాల్ని నొక్కి చెప్పింది.

"నిజంగా?" అన్నాడతను అసంకల్పితంగా.

అతని కళ్ళల్లో ఏదో స్పార్క్ తళుక్కుమంది. ఆ వెలుగుని వాసంతి ఇట్టే పసిగట్టింది.

"వెళ్ళగానే ఫోన్ చెయ్యి" అన్నాడతను.

"చెయ్యను" చెప్పిందామె.

❖ ❖ ❖

"ప్రియా'

ఎడారిలాంటి నా జీవితంలో ఒయాసిస్సులా మెరిశావు. పెళ్ళి అనే సుడిగుండంలో చిక్కి ఎటో కొట్టుకుపోతున్న నన్ను నీ ప్రేమనౌకలో ఎక్కించి అనురాగాల తీరం చేర్చావు. జీవితం అంటే సంపాదించడం, తినడం, ఆనక పెళ్ళి చేసుకుని పిల్లల్ని కనడం... అంతే అనుకుంటున్న తరుణంలో "కాదు ప్రియా! జీవితం అంటే ప్రేమ, అందమైన కలలూ, అపురూపమైన అనుభూతులూ" అంటూ నా గుండె తట్టావ్. ప్రేమ వేరు, పెళ్ళి వేరు దేనికదే కంటిన్యూ చెయ్యొచ్చు అంటూ నా వెన్ను కూడా తట్టావ్.

అజ్ఞాతంలో ఉండే నాలో ఇంత అలజడిని రేపిన నువ్వు ఇవ్వాళ కళ్ళెదురుగా నిలబడి ఇంకేం చేస్తావో? ఆ బంగారు క్షణాల్ని ఊహించుకుంటూ నన్ను నేనే ఊరించుకుంటూ నిన్నే స్మరించుకుంటూ నీ కోసం వచ్చేస్తున్నా. నన్ను నీలో కలిపేసుకుంటావో నువ్వే నాలో కలిసిపోతావో నీ యిష్టం....

ఇట్లు,
నీ గోపాలకృష్ణ

గోపాలకృష్ణ తను రాసిందాన్ని ఒకటికి రెండుసార్లు చదువుకున్నాడు. చాలా బాగా రాశాననుకున్నాడు.

కాగితాన్ని నాలుగు మడతలు పెట్టి ఓ గులాబీరంగు కవర్‌లో ఇమిడ్చాడు.

ఆ కవర్‌ని టేబుల్‌మీద పెడుతోంటే తను నిన్ననగా వాసంతికి రాసిన ఉత్తరం గుర్తొచ్చి డ్రాయర్‌లో వెదికాడు. కాగితం చేతికి తగలగానే దాన్ని కూడా నాలుగు మడతలు చేసి మరో కవర్‌లో పెట్టాడు.

"దీన్ని రేపు పోస్ట్ చేసేయాలి" అనుకున్నాడు భార్యకు రాసిన లెటర్‌కేసి చూస్తూ.

నాలుగు రోజుల తర్వాత ఎదురుచూస్తున్న ఆదివారం రానే వచ్చింది. సాయంత్రం దాకా అజ్ఞాత ప్రేయసి గురించిన ఆలోచనల్లోనే గడిపాడు. వాల్‌క్లాక్ ఐదున్నర గంటల్ని సూచిస్తుండగా హడావుడిగా లేచి స్నానానికి వెళ్ళాడు. హెడ్‌బాత్ చేసుకుని పోయినేడు పెళ్ళికని అత్తగారు కుట్టించిన సూట్ వేసుకున్నాడు. క్రాఫ్ దువ్వుకుని లైట్‌గా సెంట్ స్ప్రే చేసుకున్నాడు.

డ్రాయర్ సొరుగు లాగి అజ్ఞాత ప్రియురాలికి రాసిన ప్రేమలేఖ నుంచిన కవర్ అందుకుని స్కూటర్ స్టార్ట్ చేశాడు.

ఇంకెంత ఒక్క అరగంటలో తన అజ్ఞాత

ప్రేయసిని చూడబోతున్నాడు....

గోపాలకృష్ణతో పాటు అతని స్కూటర్ కూడా గాలిలో తేలిపోతోంది.

సరిగ్గా అనుకున్న టైంకు పది నిముషాల ముందే పార్కుకి చేరుకున్నాడు.

స్కూటర్ పార్కు చేసి పార్కులో వేట మొదలుపెట్టాడు. అట్లా వెదుకుతూ వెదుకుతూ ఉన్న అతని కళ్ళు ఓ చోట ఫిక్సయిపోయాయి.

అచ్చం ఉత్తరంలో రాసినట్టే...

పచ్చటి లాన్‌లో ఆకాశం రంగు చీరలో, జడలో పసుపురంగు గులాబీతో అటు తిరిగి కూర్చుని ఉందామె సంధ్యా దేవతలా...

గోపాలకృష్ణ హృదయం ఒక్క క్షణం లయతప్పింది. అసంకల్పితంగా ప్యాంటు జేబులోకి చేయి పోనిచ్చి, గులాబీ రంగు కవర్‌ని తడిమి చూసుకున్నాడు.

మెత్తగా నడుచుకుంటూ వెళ్ళి ఆమె వెనకగా నిలబడ్డాడు.

ఎలాగో గొంతు పెగుల్చుకుని "హలో" అన్నాడు.

ఆమె వెంటనే అతని వంక తిరగలేదు.

"హాయ్" అంది అటు తిరిగే విని వినబడనట్టు. అంటూనే చేతిని పక్కగా చాపింది.

ఆమె ఆ చేతినెందుకు చాపిందో వెంటనే అర్థమైంది గోపాలకృష్ణకి. మధురాతి మధురంగా నవ్వుకుంటూ, జేబులోంచి గులాబీరంగు కవర్‌ని తీసి ఓ సారి దాన్ని ముద్దు పెట్టుకుని, చాచిన ఆమె చేతిలో ఉంచాడు.

కవర్ చేతిలో పడగానే ఒక్కసారిగా ఇటు తిరిగిందామె.

అంతే... అంతవరకూ అప్పుడప్పుడూ మాత్రమే లయ తప్పుతున్న అతని గుండె పూర్తిగా లయ తప్పింది. ధభేల్మంటూ కింద పడేవాడేగానీ పక్కనే ఉన్న చెట్టుకొమ్మని గట్టిగా పట్టుకున్నాడు.

ఆ అజ్ఞాత ప్రేయసి అతని వంక అసహ్యంగా చూస్తూ, గులాబీ రంగు కవర్‌ని కసిగా నలుపుతూ విసవిసా నడుస్తూ పార్కు గేటు దాటి వెళ్ళిపోయింది.

❖ ❖ ❖

'ధైర్యే సాహసే వాసంతీ' అని అప్పటికి లక్షసార్లు అనుకున్నా... ఇంటికెళ్ళే ధైర్యం చెయ్యలేకపోతున్నాడు గోపాలకృష్ణ.

ఓ ఫ్రెండు దగ్గరకెళ్ళి విషయం చెప్పి భోరుమన్నాడు. ఆ ఫ్రెండ్ అతన్ని ఓదార్చి గుడ్డిలో మెల్లలాంటి ఓ ఉపాయం చెప్పి, అప్పుగా డబ్బు సాయం కూడా చేశాడు.

గోపాలకృష్ణ ఓ బట్టలషాపులో దూరి ఫ్రెండ్ సలహా ప్రకారం వాసంతి చాలా రోజులుగా అడుగుతున్న మెజంటా రంగు పట్టుచీర కొన్నాడు. స్వీట్స్, పూలూ కొన్నాడు. ఇంకా డబ్బుంటే వాసంతి చేయించుకోవాలనుకుంటున్న నెక్లెస్ కూడా తీసుకునే వాడేగానీ, ఆ నిక్ ఆఫ్ ది మూమెంట్‌లో అంత డబ్బు అతనికి దొరకలేదు.

పట్టుచీర కొన్నా సాహసం చేయలేక పదకొండు దాకా రోడ్ల వెంట తిరుగుతూనే ఉన్నాడు.

పదకొండున్నర దాటుతుండగా, ఎంత చలైనా మునక్క తప్పదన్న నిర్ణయానికొచ్చి ఇంటిముఖం పట్టాడు.

స్కూటర్ స్టాండ్ వేసి తాళం వేసి, ఇంటి ముఖద్వారం వైపు చూశాడు. తలుపులు మూసి ఉన్నాయి. లోపలంతా చీకటి.

"ప్చ్! వాసంతి ఇల్లంతా చిందరవందర చేసి ఏడ్చి ఏడ్చి పడుకుని ఉంటుంది" గాఢంగా నిట్టూర్చి... వణుకుతున్న చేతులతో కాలింగ్‌బెల్ స్విచ్ నొక్కాడు.

ఓ రెండు నిముషాల తర్వాత లైట్ వేసి తలుపు తెరిచింది వాసంతి. పిల్లిలా లోపలికెళ్ళాడు నేరుగా వాసంతి కళ్ళల్లోకి చూసే ధైర్యం లేక.

పట్టుచీరా, స్వీట్సూ, పూలూ టేబుల్‌మీద పెట్టి ఎవరో తరుముతున్నట్టు బాత్‌రూంలో దూరాడు.

రోజూ పది నిముషాల్లో చేసే స్నానాన్ని అర గంట సేపు చేసి బాత్‌రూమ్‌లోంచి రాక తప్పదు కాబట్టి బయటికొచ్చాడు.

అప్పటికే వాసంతి ప్లేట్ పెట్టి భోజనం వడ్డించేసింది. వంచిన తల ఎత్తకుండా భోజనం చేసి పడగ్గదిలోకి వెళ్ళే ధైర్యం లేక అక్కడే సోఫాలో కూర్చున్నాడు గట్టిగా కళ్ళు మూసుకుని.

వాసంతి కంచం అదీ తియ్యటం పడగ్గదిలో మంచినీళ్ళూ అవీ సర్దడం... శబ్దాల్ని బట్టి తెలుస్తూనే ఉంది.

గోపాలకృష్ణ కళ్ళు తెరిచే సాహసం చెయ్యటంలేదు. మిన్ను విరిగి ఇంకా మీద పడదేం?

బ్రహ్మాండం బద్దలవదేం?

వాసంతి తన జుట్టు పట్టుకుని చెంపలు పగలగొట్టదేం?

"హలో.. చాముండీ నేను వాసంతిని. నిద్రపోతున్నావా? మెలకువ తెచ్చుకుని జాగ్రత్తగా విను. నువ్వే ఓడిపోయావ్".

చివుక్కున కళ్ళు తెరిచాడు గోపాలకృష్ణ.

ఆ వేళప్పుడు వాసంతి ఎవరికో ఫోన్ చేస్తోంది. అవతలి ఎండ్ నుంచి ఎవరున్నారో మరి...

వాసంతి గలగలా నవ్వేస్తూ "మగాళ్ళంతా నీ మొగుడిలా వుంటారనుకోకు.. చెప్పాగా... మా వారు పేరుకే గోపాలకృష్ణగానీ బుద్ధికి శ్రీరామచంద్రుడని. అదిప్పుడు రుజువైంది".

వాసంతి ఫ్రెండ్ ఏమందో మరి...

"నిజంగా తన్నెవరో ప్రేమిస్తున్నారనుకుని ఆశపడిపోయి ప్రేమలేఖ రాసుకొచ్చేశాలేమో అనుకున్నా. పార్కులో లెటర్‌ని చదవలేదు. ఒళ్ళు మండిపోతుంటే... దాన్ని నలిపి ఉండచేస్తూ అట్లాగే ఇంటికెళ్ళిపోయా. ఇంటికెళ్ళాక అయినా ఏం రాశాడో ఈ పెద్దమనిషి అని ఉండచేసి పారేసిన ఉత్తరాన్ని తీరా విప్పి చదివితే తెల్సింది... అది పాపం ఆయన నాకు రాసిన ఉత్తరమని. జాలితో హృదయం ద్రవించిపోయిందనుకో..." అన్నది వాసంతి.

పార్కులో నేనే ఉంటానని ఆయనట్లా కరెక్టుగా ఊహించారంటే అది ఆయన



## కాజోల్‌కు మాతృత్వం

*ప్రముఖ బాలీవుడ్ నటి కాజోల్‌కు ఏప్రిల్ 20వ తేదీన ముంబయిలోని ఓ హాస్పిటల్లో అందాల పాప జన్మించింది. ఆ సమయంలో భర్త అజయ్‌దేవగన్ కాజోల్ పక్కనే ఉన్నాడు. వీరిద్దరికీ ఈ పాప తొలి సంతానం. తల్లి, పిల్ల క్షేమంగా ఉన్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలియ జేసాయి.*

గొప్పదనం, తెలివితేటలూ. నేనాడే చీప్‌గేమ్‌ని ఆయన ముందే పసిగట్టేశారన్న మాట. నేనాయనకు బుద్ధి చెప్పటం కాదు, నాకే ఆయన బుద్ధి చెప్పాలనుకుని అట్లా తెలియనట్లుగా ఉండిపోయుంటారు..."

"..... .... ...."

వాసంతి పెద్దగా నవ్వేసి "ఒట్టి కంగ్రాట్స్ కాదు. స్టార్ హోటల్‌లో నాకూ మా ఆయనకూ ట్రీట్ ఇస్తానన్నావ్. బెట్ మర్చిపోయావా?"

"..... .... ...."

వాసంతి మళ్ళీ పడీపడీ నవ్వి "సరే! నెక్స్ట్ సండే వస్తాం. గెట్ రెడీ. అన్నట్టు సారీనే. అర్ధరాత్రి ఫోన్ చేసి నీ నిద్ర చెడగొట్టేశాను. ఆయన ఎంతకీ ఇంటికి రాకపోతే టెన్షన్‌తో నీకు రింగ్ చేయలేదు. ఆయన వచ్చేసరికి ఆలస్యమైంది. రేపు చేద్దాంలే అనుకున్నా. కానీ మనసొప్పలేదు. సరే... ఉంటాను..."

ఫోన్ క్రెడిల్ చేసి గోపాలకృష్ణవైపు తిరిగింది వాసంతి. అప్పుడు చూశాడామెను అతను నింపాదిగా.

తను తెచ్చిన పట్టుచీర కట్టుకుని పూలు పెట్టుకుని శోభనం నాటి పెళ్ళికూతురిలా సింగారించుకుని ఉంది.

ఏం జరిగిందో తెలుస్తోందిగానీ పూర్తి స్థాయిలో మాత్రం అర్థం కావడం లేదు.

అతనా అయోమయంలో ఉండగానే, వాసంతి అమాంతం అతని మీదకు వాలిపోయి అతని చెంపల్ని ముద్దులతో ముంచెత్తేసింది.

అంతా బాగానే ఉంది గానీ, తను వాసంతిని అజ్ఞాత ప్రేయసి అనుకొని అదో రకంగా రాసిన లెటర్ చదివి కూడా వాసంతి తన్నెందుకు క్షమిస్తోంది? వాసంతి అతని ఆలోచనల్తో నిమిత్తంలేనిదానిలా అతన్ని మరింతగా అల్లుకుపోసాగింది. అట్లా అల్లుకుపోవడమే కాకుండా "రియల్లీ... యూ ఆర్ మై స్వీట్ హార్ట్..." అంటూ పలవరించడం మొదలెట్టింది.

దాంతో ఆ సాయంత్రం సరిగ్గా ఆరున్నర గంటలప్పుడు పార్కులో ఆగిపోయిన గోపాలకృష్ణ గుండె తిరిగి కొట్టుకోవడం ఆరంభించింది.

వాసంతిని రెండు చేతుల్తో ఎత్తేసి పడగ్గదిలోకి జొరబడ్డాడు.

అసలేం జరిగిందని మనసు అడుగుతున్నా... దాని గోలని పట్టించుకోకుండా శరీరం ఎట్లా చెబితే అట్లా విన్నాడు.

వాసంతి కోసం తను కొన్న పట్టుచీరా పూలు పూర్తిగా నలిగిపోయాక అలసిపోయిన వాసంతి గోపాలకృష్ణ గుండెలమీద తలవాల్చి పశ్చాత్తాపంతో అన్నది "సారీ అండీ... మీరెలాంటి వాళ్ళో తెల్సుకోవాలని నేనే మీకు రెండు నెలలబట్టీ ప్రేమలేఖలు రాస్తూ వచ్చాను. పూర్తిగా ఓడిపోయాను. మీరెంత మంచివారో తెలిశాక... నేను చేసిన పనికి సిగ్గుపడుతున్నాను. అసలు అసలిదంతా నా ఫ్రెండ్ చాముండి వల్లే చేశాను. అవకాశం దొరికితే మగవాళ్ళంతా వెధవలే అని వాదించింది. అందుకే మిమ్మల్ని టెస్ట్ చేయాల్సివచ్చింది".

వాసంతి కళ్ళల్లోంచి దూకుతున్న కన్నీళ్ళు గోపాలకృష్ణ గుండెల్ని తడిపేస్తున్నాయి.

అతనికి చాలా గిల్టీగా ఉంది. ఏదో విచిత్రం జరిగి ఇట్లా వాసంతి తన ముందు దోషిలా తల వంచిందిగానీ, లేకుంటే పరిస్థితి రివర్స్ అయివుండేది.

వాసంతి అతని గుండెలమీద పడుకుని అట్లాగే నిద్రపోయింది. అతనికి మాత్రం నిద్ర పట్టలేదు.

తెలతెలవారుతుండగా గుండెల మీంచి వాసంతి తలను జరిపి దిండుమీదకు సర్ది లేచి హాల్లోకి వచ్చాడు. సోఫాలో చేరగిలబడి కూర్చుని యథాలాపంగా చూస్తున్న అతనికి ఫోన్ పక్కనే పేపర్‌వెయిట్ కింద ఉన్న గులాబీ రంగు కవర్ కనబడింది.

ఒక్క ఉదుటున లేచి దాన్నందుకున్నాడు. కవరూ ఉత్తరం బాగా నలిగిపోయి ఉన్నాయి.

పార్కులో తను కవరు అందించగానే వాసంతి దాన్ని ఉండలా నలుపుతూ తనని నిప్పులు చెరిగే కళ్ళతో చూడ్డం జ్ఞాపకం వచ్చింది.

కవరు అందుకుని ఉత్తరం మడతలు విప్పాడు.

"డియర్ వసూ!

నీ కోపానికి కారణం నాకు తెలియదనుకున్నావా? నాకంతా తెలుసు. ఎట్లా తెలుసంటావా? నీ నా గుండెలయ ఒక్కటే కదా! నీ గుండె చేసే ప్రతి చప్పుడూ నాకు వినిపిస్తూనే ఉంటుంది. నన్ను ఆట పట్టిస్తున్నావ్ కదూ! ఇక నీ ఆటలు సాగనివ్వను..."

చదువుతూ చదువుతూ లేచి వెళ్ళి టేబుల్ సొరుగు లాగి అందులోంచి మరో గులాబీ రంగు కవర్ తీశాడు. కవరు చింపి ఉత్తరం మడతలు విప్పగానే అర్థమైందతనికి ఏం జరిగిందో!

పైన అడ్రస్ చెయ్యబడని రెండు కవర్‌లూ తారుమారయ్యాయి. పొరపాటు జరిగిపోయింది.

ఇది పొరబాటా? న్నో... జాక్‌పాట్.

అజ్ఞాత ప్రేయసి అనుకుని తను రాసిన ఆ ఉత్తరం వాసంతి చేతికి తనే స్వయంగా అందించి ఉంటే....

ఒళ్ళు గగుర్పొడిచింది గోపాలకృష్ణకి. ఆ ఉత్తరాన్ని ముక్కలు ముక్కలుగా చింపి చెత్తబుట్టలో వేసి ఏమీ ఎరగనట్టుగా మళ్ళీ వాసంతి పక్కలో చేరాడు.

ఆమె కోపం ఎందుకో అర్థం కాకపోయినా అంతా తెలిసినట్టు గేస్ కొడుతూ తను రాసిన లెటరే తనని రక్షించిన వైనం తలచుకుని మురిసిపోయాడు. అప్పుడే ఆనాటి గాయకుడు ఘంటసాల పాడిన పాట గాల్లో అలలు అలలుగా తేలి వచ్చి గోపాలకృష్ణ చెవులను తాకింది.

"కుడి ఎడమైతే పొరపాటు లేదోయ్... ఓడిపోలేదోయ్...."

❀

